జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

# సందేశ టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు




గురువారం 08-01-2026 | ● పేజీలు - 04 | ● వెల రూ - 2/- | ● సంపుటి 1,సంచిక 222 | ● ప్రచురణ - తెలంగాణ | ● ఎడిటర్ : కాసే అమృత



## జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్

సూర్యాపేట, (సందేశం టైమ్స్):సూర్యాపేట జిల్లా కోర్టు భవనంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి (డిస్ట్రిక్ట్ జడ్జి) లక్ష్మీ శారద గారిని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లాలో న్యాయవ్యవస్థకు సంబంధించిన పలు అంశాలపై వారు చర్చించుకున్నారు. జిల్లా అభివృద్ధి, పాలనలో న్యాయ విభాగం అందిస్తున్న సహకారం పట్ల జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ న్యాయమూర్తికి పూల మొక్కను అందజేసి గౌరవంతెలిపారు.

## అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత

### మార్చి 31లోగా హుజూర్‌నగర్ రామస్వామి గుట్ట వద్ద 2160 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి





సూర్యాపేట, (సందేశం టైమ్స్): అర్హులైన ప్రతి పేదవాడికి రాజకీయాలకు అతీతంగా, కులం-మతం-వర్గం చూడకుండా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని రాష్ట్ర మంత్రి (గృహ నిర్మాణ శాఖ) స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని, ఏప్రిల్‌లో రెండో విడత ప్రారంభమవుతుందని, రానున్న రెండేళ్లలో మరో రెండు విడతల్లో ఇండ్ల పంపిణీ పూర్తి చేస్తామని తెలిపారు. సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్ర సమీపంలోని రామస్వామి గుట్ట వద్ద నిర్మిస్తున్న 2160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీ పనులను సహచర మంత్రి, రాష్ట్ర ఇరిగేషన్ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి గౌతమ్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, గృహ నిర్మాణ శాఖ అధికారులు, కాంట్రాక్టర్‌తో కలిసి పరిశీలించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఇండ్ల నిర్మాణాలు, సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్‌ను తనిఖీ చేసి, మార్చి 31లోగా అన్ని ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి, రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలన్నీ కల్పించాలని అధికారులను ఆదేశించారు. హుజూర్‌నగర్ కాలనీని మోడల్ కాలనీగా అభివృద్ధి చేస్తామని, పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారిని నియమించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. మిగిలిన పనుల అంచనాలు పంపితే ఈ నెల 15లోగా అనుమతులు మంజూరు చేస్తామని, అవసరమైతే పనులను విభజించి పూర్తి చేయాలని సూచించారు. ఒక్కో ఇంటికి రూ.5 లక్షల వ్యయంతో ఇండ్లు నిర్మిస్తున్నామని, లబ్ధిదారులకు ప్రతి సోమవారం దశలవారీగా బిల్లులు చెల్లిస్తున్నామని తెలిపారు. అసెంబ్లీలో ఎమ్మెల్యేలు కోరినట్లుగా మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు, గతంలో గృహజ్యోతి కింద మంజూరైన పెండింగ్ ఇండ్లను కూడా పూర్తి చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోందని పేర్కొన్నారు. గృహ నిర్మాణ పాలసీ ప్రకారం బహు పేదల నుంచి దరఖాస్తులు స్వీకరించి, మార్చి 31లోగా ఇండ్లు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని, ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల తుది జాబితా రూపొందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.

## ఈనెల 19న సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మేడారం ఆధునీకరణ పనుల ప్రారంభం

### వరంగల్ అభివృద్ధికి రూ.4 వేల కోట్లు... వారంలోగా టెండర్లు, స్టేడియం-స్పోర్ట్స్ స్కూల్‌కు చర్యలు




వరంగల్, (సందేశం టైమ్స్): చారిత్రక ప్రాముఖ్యత కలిగిన సమ్మక్క-సారలమ్మ గద్దెల ఆధునీకరణ పనులు దాదాపు 95 శాతం పూర్తయ్యాయని, సుమారు రూ.300 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ పనులను ఈ నెల 19న గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు ప్రారంభించనున్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు తెలిపారు. బుధవారం వరంగల్‌లో ఉమ్మడి జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజకవర్గాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, మేడారం జాతర ఏర్పాట్లపై రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క గారు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారితో కలిసి సమీక్షించిన అనంతరం ఆయన మాట్లాడారు. వరంగల్ పట్టణాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా రూ.4,000 కోట్లను మంజూరు చేశారని, వరద ప్రభావిత కోర్ అర్బన్ ప్రాంతాల్లో ముందుగా డ్రైనేజీ పనులు చేపడతామని, రూ.570 కోట్ల వ్యయంతో చేపట్టే మౌలిక వసతులు, తాగునీటి విస్తరణ పనులకు వారంలోగా టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. ఇందిరమ్మ ఇండ్లు, 2 బిహెచ్‌కె ఇండ్లతో పాటు మధ్యతరగతి, అతి తక్కువ ఆదాయ మధ్యతరగతి ప్రజలకు హౌసింగ్ బోర్డు ద్వారా కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు తరహాలో ఇండ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించామన్నారు. వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్ భూసేకరణను త్వరగా పూర్తి చేయాలని, భద్రకాళి ఆలయం మాడవీధులు, చెరువుల పునరుద్ధరణ పనులను వేగవంతం చేయాలని, వరదలతో దెబ్బతిన్న కాకతీయ టెక్స్టైల్ పార్క్‌ను పునరుద్ధరించాలని సూచించారు. సుమారు రూ.1,100 కోట్లతో నిర్మిస్తున్న 24 అంతస్థుల ఆసుపత్రిని వచ్చే ఏప్రిల్‌లో ప్రారంభించి వరంగల్‌ను హెల్త్ సిటీగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం యోచిస్తోందని, విమానాశ్రయ భూసేకరణ పూర్తి చేసిన అధికారులను అభినందిస్తూ వరంగల్‌లో క్రీడా స్టేడియం, స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు డీపీఆర్ రూపొందించాలని ఆదేశించామని తెలిపారు. సుమారు 200 ఏళ్లపాటు నిలిచేలా రాతి కట్టడాలతో మేడారం అభివృద్ధి పనులు చేపట్టామని, తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా వచ్చే భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు పేర్కొన్నారు.




స్పోర్ట్స్ న్యూస్ హైదరాబాద్

## గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు సీఎం కప్–2025 క్రీడా పోటీలు పోస్టర్ ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (సందేశం టైమ్స్): గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఈ నెలలో నిర్వహించనున్న చీఫ్ మినిస్టర్స్ కప్ – 2వ ఎడిషన్–2025 క్రీడా పోటీల పోస్టర్‌ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు ఆవిష్కరించారు.ఈ క్రీడా పోటీలపై ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ నెల 8వ తేదీ నుంచి 17వ తేదీ వరకు పది రోజుల పాటు టార్చ్ ర్యాలీ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.అనంతరం క్రీడా పోటీలు ఈ నెల 17 నుంచి 22వ తేదీ వరకు గ్రామ స్థాయిలో, 28 నుంచి 31 వరకు మండల స్థాయిలో, ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు నియోజకవర్గ స్థాయిలో, ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు జిల్లా స్థాయిలో, అలాగే ఫిబ్రవరి 19 నుంచి 26వ తేదీ వరకు రాష్ట్ర స్థాయిలో జరగనున్నాయి.డిసెంబర్ నెలలో జరగాల్సిన ఈ క్రీడా పోటీలు వివిధ కారణాల వల్ల వాయిదా పడినట్లు అధికారులు వెల్లడించారు. గ్రామం నుంచి రాష్ట్ర స్థాయి వరకు వివిధ స్థాయిల్లో మొత్తం 44 రకాల క్రీడల్లో శాట్స్ (SATG) ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించనున్నారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, శాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, SATG ఎండీ సోనీబాల గారు తదితరులు పాల్గొన్నారు.

## పసిడి ధరలు మళ్లీ మంటలు... వెండి పరుగుకు బ్రేక్ లేదు





*అంతర్జాతీయ ప్రభావం: దేశీయంగా బంగారం–వెండి ధరల్లో భారీ మార్పులు*

హైదరాబాద్, (సందేశం టైమ్స్): ఈ 7 జనవరి 2026 నే దేశీయ మార్కెట్లో బంగారం మరియు వెండి ధరలు అంతర్జాతీయ పరిస్థితులు, పెట్టుబడి డిమాండ్ ప్రభావంతో మారుతూ ఉన్నాయి. 24 క్యారెట్ బంగారం ధర సుమారు ₹13,880-₹13,948 ప్రతి గ్రాముకు చేరగా, 22 క్యారెట్ బంగారం ధర సుమారు ₹12,720-₹12,800 ప్రతి గ్రాముకు ట్రేడ్ అయింది, ఇది కొంతమేర పెరుగుదల లేదా నిలబడ్డ ధోరణిని సూచిస్తోంది. కొన్నిసార్లు కొంత ఊగడ-కుంగడ కనిపిస్తుండగా, ధరలు నగరాల ప్రాతినిధ్యంగా కూడా తేడాలు ఉన్నాయి, ఉదాహరణకు చెన్నైలో గోల్డ్ ధర ఎక్కువగా, ఇతర పెద్ద నగరాలన్నింటిలో సImmilar స్థాయిల్లో నిలుస్తున్నాయి. అలాగే వెండి ధర కూడా ప్రతికిలో సుమారు ₹2,50,000-₹2,60,000గా నిలిచింది, ఇది గత కొన్ని రోజుల ధోరణితో పోలిస్తే కొంత-కొంచెం పెరుగుదల లేదా ఊపిరి మార్పులుగా ఉంది — అంతర్జాతీయ మార్కెట్ లో సేఫ్-హెవెన్ డిమాండ్ కారణంగా ధరలపై ప్రభావం ఉంది. ప్రస్తుతం పెట్టుబడి మార్గాలను పరిశీలించే వారు ఈ ధరలను పరిగణనలోకి తీసుకోవాలి, అలాగే స్థానిక ఆభరణాల మార్కెట్‌లోని అదనపు ఛార్జీలు కూడా చివరి కొనుగోలు ధరలను ప్రభావితం చేస్తాయని నిపుణులు సూచిస్తున్నారు



## నల్లజెర్ల బాధితులతో వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్ ఆశ్వాసనులు

తాడేపల్లి, (సందేశం టైమ్స్):ఆంధ్రప్రదేశ్ నల్లజెర్ల పోలీస్ బాధితులు తాజాగా వైఎస్సార్‌సీపీ అధినేత మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిను తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో కలిశారు మరియు తమ బాధలు, ఘటన అనంతర పరిణామాలపై వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జగన్ బాధితులకు తమ సమస్యలను సమగ్రంగా అర్థం చేసుకున్నానట్టి, పక్షపాతం లేకుండా న్యాయం పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. బాధితుల పరిస్థితిని అత్యున్నత స్థాయిలో పర్యవేక్షించి తగిన ఫలితాలు వచ్చేలా వారి పక్షాన నిలబడతాను అంటూ జగన్ పేర్కొన్నారు. జగన్‌తో జరిగిన ఈ భేటీలో బాధితులు సీఎం, వైసీపీ నేతలకు సంబంధించి తమ నమ్మకాన్ని వ్యక్తీకరించారు మరియు సమస్యల పై వెంటనే సమాధానాలు వచ్చేలా జగన్ సూచించిన విధంగా చర్యలు చేపట్టమని కోరుకున్నారు.



## వల్లభాపురంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

చివ్వెంల మండలం, సూర్యాపేట జిల్లా, (సందేశం టైమ్స్): చివ్వెంల మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వల్లభాపురం గ్రామానికి చెందిన మేకల నాగరాజుకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. అనంతరం పటేల్ రమేష్ రెడ్డి గారు మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్‌ను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వల్లభాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు తిక్కల ఆంజనేయులు గారు, కాంగ్రెస్ నాయకులు ఉండ్రుగొండ గిరి దుర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ రామ్మూర్తి యాదవ్ గారు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఫారుక్ గారు, వెలుగు వెంకన్న గారు, వేట వెంకన్న గారు, దారావత్ రవి గారు తదితరులు పాల్గొని సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ విషయాన్ని గ్రామ ప్రజలకు వివరించారు.

## నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ఘన సన్మానం

### మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



సందేశం టైమ్స్: నారాయణఖేడ్ ఇంచార్జి జనవరి 7 మెదక్ జిల్లా ,ఆందోల్ నియోజకవర్గంలోని అల్లాదుర్గం మండల పరిధిలోని గ్రామాలకు చెందిన నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అల్లాదుర్గం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా నరసింహారెడ్డిని, ఉపాధ్యక్షుడిగా సౌమ్య సురేష్ గౌడ్‌ను, ప్రధాన కార్యదర్శిగా హరికృష్ణను, కార్యదర్శిగా మాన్యా నాయక్‌ను, ఉప కార్యదర్శిగా రేణుక సిద్ధును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.శేషారెడ్డి గారి నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ రావు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాం, మండల ప్రధాన కార్యదర్శి బాలకిషన్, గౌరవ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వీరన్న పటేల్, గోపాల్ రెడ్డి, కవిత విటల్, రమ్య భూమిరెడ్డి, శంకర్ నాయక్, సర్పంచ్ శశిధర్ రెడ్డి, ఉప సర్పంచులు శ్రీకాంత్, బాలమణి, సాయిలు, మొగులయ్య, శ్రీశైలం,అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర్, విట్టల్ రెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్ పటేల్, చెన్నప్ప, అంజ గౌడ్, రాజా గౌడ్, కిరణ్, నర్సింలు, సదానందం, యాదగిరి, నాగరాజు, అంజయ్య, సాయిబాబా, తుకారాం, భాను, పాప, తలారి సాయిలు, నాగయ్య, హన్మయ, బేతాయ, షరీఫ్, బాలరాజ్, సంగమేశ్వర్, శ్రీను, రాములు, ప్రభు, రోషన్, అభిలాష్ రెడ్డి, సత్యనారాయణ, సుధాకర్, జెమిని బాయ్, రాజు నాయక్, కేశ నాయక్, శంకర్ నాయక్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## బాల్ వివాహ ముక్త్ భారత్" లక్ష్యంగా చట్టపరమైన అవగాహన

### ZPHS పీఎం శ్రీ స్కూల్‌లో జిల్లా న్యాయ సేవల అథారిటీ కార్యక్రమం

సూర్యాపేట, జనవరి 7 (సందేశం టైమ్స్):బాల్య వివాహ నిషేధ చట్టం-2006ను కఠినంగా అమలు చేయడం, బాల్య వివాహాల నివారణ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా "బాల్ వివాహ ముక్త్ భారత్" కార్యక్రమాన్ని సూర్యాపేట జిల్లా న్యాయ సేవల అథారిటీ బుధవారం నిర్వహించింది.ఈ కార్యక్రమం సూర్యాపేట పట్టణంలోని ZPHS పీఎం శ్రీ స్కూల్లో నిర్వహించగా, సీనియర్ సివిల్ జడ్జి曁 జిల్లా న్యాయ సేవల అథారిటీ కార్యదర్శి ఫర్హీన్ కౌసర్ గారు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.వివాహం జీవితంలో కీలకమైనదని, దానికి చట్టపరంగా నిర్ధారించిన వయసు తప్పనిసరిగా ఉండాలని ఆమె తెలిపారు. అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు పూర్తయ్యేలోపు వివాహం చేసుకుంటే అది బాల్య వివాహం కిందకు వస్తుందని, అటువంటి వివాహాలకు పాల్పడిన వారు శిక్షార్హులవుతారని స్పష్టం చేశారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకోవడం వల్ల ఆరోగ్య, సామాజిక, విద్యా సంబంధిత అనేక సమస్యలు ఎదురవుతాయని విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొంపల్లి లింగయ్య, గుంటూరు మధు, ఎస్ఐ వెంకన్న, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సభ్యురాలు కే. ప్రియదర్శినితో పాటు ఇతర న్యాయ, పోలీసు, విద్యా శాఖ అధికారులు పాల్గొన్నారు.బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు సమాజం మొత్తం బాధ్యతగా ముందుకు రావాలని వక్తలు పిలుపునిచ్చారు.



## హుజూర్నగర్‌లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ


### ₹40 కోట్లతో ఏటిసి, ₹6 కోట్లతో ఐటీఐ కళాశాల నిర్మాణం

### ఏటిసి విద్యార్థులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ముఖాముఖి

సూర్యాపేట, జనవరి 7 (సందేశం టైమ్స్):యువతకు నైపుణ్య శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌లు (ఏటిసి) ఏర్పాటు చేసిందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.హుజూర్నగర్ పట్టణంలోని రామస్వామి గుట్ట వద్ద ₹40 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్, అలాగే ₹6 కోట్లతో నిర్మిస్తున్న ఐటీఐ కళాశాల భవన నిర్మాణ పనుల పురోగతిని బుధవారం మంత్రి పరిశీలించారు. అనంతరం ఏటిసి విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఏటిసి ద్వారా ఆటోమేషన్, రోబోటిక్స్, ఇంజినీరింగ్ డిజైన్ టెక్నీషియన్, 3డీ లేజర్ ప్రింటింగ్, మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్, సిఎన్‌సి మిషన్ టెక్నీషియన్ వంటి ఆధునిక కోర్సుల్లో శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. 2025-26 విద్యాసంవత్సరంలో 172 మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని, వారందరికీ నైపుణ్యాలు పెంపొందించి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు.అనంతరం రోబోటిక్స్‌లో శిక్షణ పొందుతున్న లింగగిరి గ్రామానికి చెందిన శ్రీలతతో పాటు, మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెసింగ్‌లో శిక్షణ పొందుతున్న రాయనిగూడెం గ్రామానికి చెందిన ఉషారాణి, శ్రావణిలతో మంత్రి మాట్లాడారు.ఏటిసి లో శిక్షణ పూర్తిచేసిన ప్రతి విద్యార్థికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ఏటిసి కి త్రాగునీటి వసతి, టాయిలెట్లు ఏర్పాటు, రవాణా సదుపాయం కల్పించేందుకు వెంటనే నిధులు మంజూరు చేస్తానని ప్రకటించారు.అనంతరం ఐటీఐ కళాశాల భవన నిర్మాణ పనులను పరిశీలించిన మంత్రి, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేసి జూన్ నాటికి తరగతులు నిర్వహించేలా అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పీ కే. నరసింహ, ఏటిసి కళాశాల ప్రిన్సిపల్ శ్రీరామ్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఓటర్ జాబితా అభ్యంతరాలపై స్పష్టమైన ఆదేశాలు



### నిర్ణిత గడువులోగా పరిష్కరించాలి : రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

తెలంగాణ | సూర్యాపేట శెట్టి వెంకటేష్

సూర్యాపేట, జనవరి 7 (సందేశం టైమ్స్): మున్సిపల్ వార్డుల వారిగా ప్రచురించిన ముసాయిదా ఓటర్ జాబితాపై వచ్చిన అభ్యంతరాలు, ఫిర్యాదులను నిర్ణిత గడువులోగా పరిష్కరించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికల సంసిద్ధత, ఓటర్ జాబితాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ బుధవారం హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అదనపు కలెక్టర్ కె. సీతారామారావుతో కలిసి కలెక్టరేట్ నుంచి హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిషనర్ జిల్లాల వారీగా ఓటర్ జాబితాలపై వచ్చిన అభ్యంతరాల వివరాలను సమీక్షించారు. ఈ నెల 12వ తేదీన వార్డుల వారిగా ఫోటో ఎలక్టోరల్ జాబితా ప్రచురించడంతో పాటు, 13వ తేదీన డ్రాఫ్ట్ పోలింగ్ కేంద్రాల జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. 16వ తేదీన తుది పోలింగ్ కేంద్రాల వివరాలు ప్రకటించి, పోలింగ్ కేంద్రాల వారీగా ఫోటో ఎలక్టోరల్స్‌ను ప్రచురిస్తామని వెల్లడించారు.అభ్యంతరాలు, ఫిర్యాదులను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. 2025 సంవత్సరానికి సంబంధించిన మూడవ సప్లిమెంటరీ ఓటర్ జాబితా గత నవంబర్ 15న విడుదల కాగా, దాని ఆధారంగా జనవరి 1న పట్టణాల్లో వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేసినట్లు తెలిపారు. అవసరమైన అన్ని చోట్ల వెబ్‌కాస్టింగ్ చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ, జిల్లాలో కొన్ని వార్డుల మ్యాపింగ్ సమయంలో బౌండరీ పరిధిలో తప్పిదాలు జరిగాయని, వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మున్సిపల్ కమిషనర్లు హనుమంత్ రెడ్డి, రమాదేవి, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, మున్వర్ అలీతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ క్యాంపస్‌ను యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేస్తాం

### సంగారెడ్డి-మెదక్ జిల్లాల్లో వసతులు, కాలేజీలు అందుబాటులో ఉన్నాయి: మంత్రి దామోదర్ రాజనర్సింహ



మంత్రి దామోదర్ రాజనరసింహ

సందేశం టైమ్స్:సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి జనవరి 7, సుల్తాన్‌పూర్ జేఎన్‌టీయూ క్యాంపస్‌ను భవిష్యత్తులో యూనివర్సిటీగా మార్చే అంశాన్ని పరిశీలిస్తామని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు.యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన విశాలమైన ప్రాంగణం, అన్నిరకాల, వసతులు అఫ్లియేషన్‌కు సరిపడా కాలేజీలు సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు.2012లో తాము అధికారంలో ఉన్నప్పుడు జేఎన్‌టీయూ క్యాంపస్‌ను సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటు చేయించానని, ఆ కాలేజీని యూనివర్సిటీగా అప్‌గ్రేడ్ చేయాలన్న ఆలోచన తనకు ఉందన్నారు.భవిష్యత్తులో ఆ దిశగా చర్యలు తీసుకుంటామని మంగళవారం శాసన మండలిలో యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడించారు.సంగారెడ్డి జిల్లాలో అనేక పరిశ్రమలు ఉన్నాయని, ఇక్కడి పరిశ్రమలకు అవసరమైన స్కిల్డ్ కోర్సెస్ అందించే అద్భుతమైన యూనివర్సిటీని భవిష్యత్తులో ఏర్పాటు చేసే ఆలోచన చేస్తామన్నారు.




## కన్సాన్‌పల్లి ఎంపీపీఎస్‌లో నూతన గ్రంథాలయ ప్రారంభం

### రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం —ఎంఈఓ కృష్ణ

సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 7 జనవరి సంగారెడ్డి జిల్లా అందోల్ మండల్ పరిధిలో నీ కన్సాన్‌పల్లి గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కృష్ణ మాట్లాడుతూ, గ్రంథాలయం అనేది విద్యార్థులకు విజ్ఞాన భాండాగారమని పేర్కొన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణ గారు, ఆర్‌టీఓ సంగారెడ్డి, ఏఎంవీఐ కంది శిరీష మేడం రూమ్ టూ రీడ్ స్వచ్ఛంద సంస్థ యాజమాన్యం ప్రభు సార్ సేవలను అభినందించారు.అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలా దేవి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు సుభద్రా దేవి, పాఠశాల చైర్పర్సన్ విజయతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది సుష్మ, స్రవంతి, నాగన్న, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

## సురక్ష అభియాన్ కింద రహదారి భద్రతపై న్యాయ అవగాహన ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో జిల్లా న్యాయ సేవల అథారిటీ కార్యక్రమం




సూర్యాపేట, జనవరి 7 (సందేశం టైమ్స్):సూర్యాపేట జిల్లాలో రహదారి ప్రమాదాలను నివారించేందుకు, ప్రజల్లో చట్టపరమైన అవగాహన కల్పించాలనే లక్ష్యంతో సురక్ష అభియాన్ - రహదారి భద్రతా కార్యక్రమం కింద జిల్లా న్యాయ సేవల అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం బుధవారం సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించగా, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి రజిత గోపు గారు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థినీ-విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జీవితం ఎంతో అమూల్యమైనదని, లైసెన్స్ లేకుండా వాహనం నడపడం మోటార్ వెహికల్ చట్టం ప్రకారం నేరమని తెలిపారు. ఇటువంటి నిర్లక్ష్యం వాహనం నడిపే వ్యక్తికే కాకుండా, వారి కుటుంబ సభ్యులు, వారిపై నమ్మకం పెట్టుకున్న వారందరికీ తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని హెచ్చరించారు.లైసెన్స్ లేకుండా వాహనం నడపడం వల్ల చట్టపరమైన శిక్షలు తప్పవని, రహదారి భద్రత నిబంధనలు పాటించడం ప్రతి పౌరుని బాధ్యత అని వివరించారు. అలాగే మోటార్ వెహికల్ చట్టంలోని ముఖ్యమైన అంశాలను విద్యార్థులకు స్పష్టంగా అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ నాగరాణి, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ బొల్లెద్దు వెంకటరత్నం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బట్టిపల్లి ప్రవీణ్ కుమార్‌తో పాటు ఇతరులు పాల్గొన్నారు.రహదారి భద్రతపై యువతలో అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

# డ్రగ్స్ అవగాహనలో లీగల్ అవేర్‌నెస్: NALSA కార్యక్రమం సూర్యాపేటలో జూనియర్ కళాశాలలో నిర్వహణ

## "యువతలో డ్రగ్స్ వ్యసనం రద్దు, చట్టపరమైన అవగాహన పెంపొందించడమే లక్ష్యం"





సూర్యాపేట, జనవరి 7 (సందేశం టైమ్స్):సూర్యాపేట జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి అపూర్వ రవళి గారు బుధవారం సూర్యాపేటలోని శ్రీమేధ జూనియర్ కళాశాలలో NALSA పథకం (DAWN – డ్రగ్ అవేర్‌నెస్ అండ్ వెల్‌నెస్ నావిగేషన్ ఫర్ ఎ డ్రగ్-ఫ్రీ ఇండియా) 2025 కింద లీగల్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్జి అపూర్వ రవళి మాట్లాడుతూ, తల్లిదండ్రుల కష్టాన్ని పిల్లలు చెడు అలవాట్ల వల్ల వృథా చేయకుండా చూసుకోవాలని, మంచి స్నేహితులు మంచి అలవాట్లను అలవర్చుకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు. యువత డ్రగ్స్, మద్యపానం వల్ల జీవితానికి నష్టం కలుగుతుందని, సినిమాలు, సోషల్ మీడియా ప్రభావంతో డ్రగ్స్ వైపు ఆకర్షితులవడం తీవ్రంగా నిందనీయమైనదని పేర్కొన్నారు.అలాగే విద్యార్థినీ–విద్యార్థులు తమ హక్కులు పాటిస్తూ, బాధ్యతలను కూడా తగిన విధంగా ఆచరిస్తూ ముందుకు వెళ్ళాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ/చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సుంకరబోయిన రాజు, నామినేటెడ్ మెంబర్స్ నల్లపాటి మమత, కళాశాల ప్రిన్సిపల్ బి. నాగేశ్వరరావు, ఎస్ఐ అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా యువతలో డ్రగ్స్ కంటే దూరంగా ఉండే భావన, లీగల్ అవగాహన పెంపొందించడం లక్ష్యంగా ఉంది.




# సీఎస్ఆర్ గుడ్‌న్యూస్: పీఎం కిసాన్ 22వ విడత కోసం రైతులకు కీలక అప్డేట్!

సందేశం టైమ్స్ హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం (PM-KISAN) 22వ విడత (₹2,000) ని 2026లో మార్చి/ ఫిబ్రవరిలో విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది, అయితే పరీక్ష తరహాలో కీలక మార్పులు కూడా వచ్చాయి — ఇప్పుడు రైతుల phe e-KYC తో పాటు ఫార్మర్ ID తప్పనిసరిగా ఉండాలి, లేకపోతే వారికి నిధులు రాకపోవచ్చని ప్రభుత్వం సరైన హెచ్చరికలు జారీ చేసింది. ఈ కొత్త నిబంధనల ప్రకారం సెల్ ఫోన్‌లో పొందిన OTPతో e-KYC పూర్తి చేయాలి, ఆధార్ సంఖ్యను బ్యాంక్ ఖాతాతో సరిచూసి లింక్ చేయాలి, అలాగే ల్యాండ్ రికార్డులు కూడా ధృవీకరించాలి, లేకపోతే 22వ కిస్ట్ అలాగే 21వ విడతలు కూడా వాయిదా పడే అవకాశముందన్నారు. పీపుల్ పెద్ద మొత్తం కోసం కొన్ని నివేదికలు 21వ + 22వ విడతలను కలిపి ₹4,000 వరకు రైతులకు వచ్చే అవకాశం ఉందని సూచిస్తున్నాయి, కాని అధికారికంగా దీనిపై చురుకైన ప్రకటన ఇంకా రావలేదని కూడా తెలిపింది




# తెలంగాణ ప్రభుత్వం పదో తరగతి విద్యార్థులకు ఉచిత స్నాక్స్ అందజేస్తుంది

సందేశం టైమ్స్ హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వ స్కూల్ ఎడ్యుకేషన్ విభాగం కీలక నిర్ణయం తీసుకుని, ఫిబ్రవరి 16 నుంచి మార్చి 10 వరకు పదో తరగతి (SSC) విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత స్నాక్స్ అందించనుందని ప్రకటించింది. ఈ కార్యక్రమం వార్షిక పరీక్షల సమయానికి విద్యార్థుల శారీరక శక్తిని, ఆరోగ్యాన్ని మద్దతుగా నిలుపడంలో దోహదపడుతుంది. మొత్తం రూ. 4.23 కోట్ల నిధులు ఈ పథకానికి మంజూరు అయ్యాయి. పరీక్షలు మార్చి 14 నుంచి ఏప్రిల్ 16 వరకు జరగనుండగా, విద్యార్థులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందుతారు.



# ఖమ్మం: అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్ – రూ.7.30 లక్షల బంగారు నగలు స్వాధీనం

సందేశం టైమ్స్ ఖమ్మం, 06.01.2026: రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ పోలీసులు, ఇన్స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ నేతృత్వంలో కోయచిలక క్రాస్ రోడ్ వద్ద వాహనాల తనిఖీ చేయగా, ఆటోలో వస్తున్న మూడుగురు వ్యక్తులు పోలీసులు చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వారిని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. విచారణలో, 02.01.2026న రేగులచిలక గ్రామంలోని రాంబాబు ఇంటిలో లంజపల్లి శేకర్ @టోనీ, జంగా వెంకన్న, కొరకొప్పుల నవీన్ ఈ ఇంటికి బంగారు వస్తువులు (114 గ్రాముల బరువుతో రూ.7,30,740/- విలువ) దొంగిలించినట్లు బయటపడింది. ఈ రోజు స్వాధీనం చేసుకున్న బంగారు నగలు, ఒక ఆటోతో నిందితులను రిమాండ్‌కు తరలించారు. అరెస్టులో కీలక పాత్ర పోషించిన CI ఉస్మాన్ షరీఫ్, SI G.నరేష్, M.తేజేశ్వర్ రెడ్డి, HC S.రవి కుమార్, K.సంజీవ్ కుమార్, PC శ్రీనివాసులు మరియు పోలీసులు CP శ్రీ సునీల్ దత్తు IPS, ACP శ్రీ S.V.రమణమూర్తి గారుల ద్వారా అభినందించబడ్డారు.




# 2026 సంక్రాంతి పండుగ తేదీలపై గందరగోళం లేదండి.. భోగి, మకర సంక్రాంతి & కనుమ ఖరారు!

సందేశం టైమ్స్ హైదరాబాద్: 2026 సంక్రాంతి పండుగ తేదీలపై జనాభాలో ఏర్పడిన గందరగోళ పరిస్థితిని దాటుకుని పండితుల నివేదిక ప్రకారం ఈ ఏడాది సంక్రాంతి వేడుకలు భోగి పండుగను జనవరి 13/14 తేదీఅలు ప్రారంభించి, మకర సంక్రాంతి ప్రధాన పండుగను జనవరి 14/15 (సూర్యుడు మకర రాశికి ప్రవేశించే సందర్భం) జరుపుకుంటారు అని ఖరారు అయ్యింది. ఆ తర్వాతి రోజైన జనవరి 15/16న కనుమ పండుగ పురస్కరించబడుతుంది, ఇందులో సెలబ్రేషన్లు, సాంప్రదాయ కార్యకలాపాలు శాంటీగా ఉంటాయి. భోగి నుంచి మకర సంక్రాంతి, అనంతరం కనుమ వరకు మూడు రోజుల పాటు పండుగ యొక్క సంప్రదాయాలు కొనసాగుతుంటాయి, అందులో ప్రజలు గాలిపటాలు ఎగరించడం, పశువుల పూజలు, కుటుంబ వస్తువుల కర్తవ్యాలు వంటి వివిధ కార్యక్రమాలతో ఆనందంగా జరుపుకుంటారు.



2 THE GAZETTE OF INDIA : EXTRAORDINARY [PART II—SEC. 3(ii)]

MINISTRY OF HOME AFFAIRS

(Office Of Registrar General, India)

NOTIFICATION

New Delhi, the 7th January, 2026

**S.O. 99(E).**—In exercise of the powers conferred by section 3 and section 17A of the Census Act, 1948 (37 of 1948) read with rules 6A and 6D of the Census Rules, 1990 and in supersession of the notification of the Government of India in the Ministry of Home Affairs (Office of the Registrar General, India) number S.O. 119(E), dated the 7th January, 2020, published in the Gazette of India, Extraordinary, Part II, Section 3, Sub-section (ii), dated the 9th January, 2020, except as respects things done or omitted to be done before such supersession, the Central Government hereby declares that the houselisting operations of the Census of India 2027 shall take place between 1st April, 2026 and 30th September, 2026 in all States and Union territories in India during the period of thirty days specified by each State and Union territory. There shall also be an option for self-enumeration which shall be conducted in fifteen days' time period just before the start of house to house houselisting operations of thirty days.

[F. No: 9/8/2025- CD (Cen)]

MRITUNJAY KUMAR NARAYAN, Registrar General and Census Commissioner

# నిజామాబాద్ స్థానిక సంస్థల శాసన మండలి సభ్యత్వానికి కల్వకుంట్ల కవిత చేసిన రాజీనామా ఆమోదం

సందేశం టైమ్స్ హైదరాబాద్: తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఈరోజు నిజామాబాద్ స్థానిక సంస్థల శాసన మండలి సభ్యురాలిగా ఉన్న బీఆర్ఎస్ నేత కల్వకుంట్ల కవిత చేసిన రాజీనామాను అధికారంగా ఆమోదించారు. ఆమె 2021లో నిజామాబాద్ స్థానిక సంస్థల కోటాలో శాసన మండలి సభ్యురాలిగా ఎన్నికై విధులు చేపట్టింది. 2025 సెప్టెంబరులో బీఆర్ఎస్ పార్టీ నుండి ఆమె నియంత్రితంగా రాజీనామా చేసినప్పటికీ, ఇటీవలే అది శాసన మండలి ఛైర్మన్ ద్వారా 06.01.2026 నాటి న విడదీయబడింది మరియు శాసన కార్యదర్శి ద్వారా అధికారిక నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఈ రోజు పరిస్థితి షరతో రాజకీయ చర్చలకు, త్వరలో ఉప ఎన్నిక ఆసక్తికర యోజనలకు చోటు ఇస్తోంది.




పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రీది

# టీ20 ప్రపంచకప్ 2026: షాహిద్ అఫ్రీదీ ICC వైఖరిపై తీవ్ర విమర్శలు – "భారత్ పక్షపాతం సిగ్గుచేటు

సందేశం టైమ్స్ హైదరాబాద్, జనవరి 7: క్రికెట్ ప్రపంచంలో టి20 ప్రపంచకప్ 2026 చర్చలు వేడెక్కిన సందర్భంలో, పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రీదీ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ICC) భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI)-బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (BCB) మధ్య వివాదంపై స్పందించి ICC యొక్క ప్రస్తుత వైఖరిని తీవ్రంగా విమర్శించారు. అఫ్రీదీ పేర్కొన్నట్లుగా, ICC భారతదేశం పట్ల పక్షపాతంతో వ్యవహరిస్తున్నట్లుగానే కనిపిస్తున్నది, ఇది ప్రపంచ క్రికెట్ స్థాయిలో చాలా సిగ్గుచేటు చర్య అని ఆయన అభిప్రాయపడ్డారు. అఫ్రీదీ తన వ్యాఖ్యలలో, ICC అన్ని బోర్డులకు సమానంగా వ్యవహరించాలని, ఒకే దేశం పట్ల తారతమ్యం చూపకూడదని స్పష్టంగా చెప్పారు. ఈ వివాదం ప్రధానంగా BCB యొక్క పాక్‌లతో పర్మేయం, మ్యాచ్‌లను భారత్‌లోంచి వేరే వేదికలకూ మార్చాలన్న అభ్యర్థనల నేపథ్యంలోICC నిర్ణయాలు వీలైన పరిణామాలపై ప్రభావం చూపుతున్నాయి. 2026- టీ20 ప్రపంచకప్ భారత్ మరియు శ్రీలంకలో ఫిబ్రవరి 7 నుండి ప్రారంభమవుతుంది, కానీ బంగ్లాదేశ్ విభాగంతో సంబంధించిన క్రికెట్ రాజకీయ చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి.



# అండర్-19 క్రికెట్: వైభవ్ సూర్యవంశీ సౌతాఫ్రికా U19 పై విజయంలో చరిత్ర రాయడానికి సిద్ధం

సందేశం టైమ్స్ హైదరాబాద్, జనవరి 7: భారత అండర్-19 జట్టు యువ కెప్టెన్ వైభవ్ సూర్యవంశీ సౌతాఫ్రికా U19 జట్టుతో జరుగుతున్న మూడు మ్యాచ్ యూన్-19 ODI సిరీస్‌లో అద్భుత ప్రదర్శనతో చరిత్ర దిశగా అడుగులు వేస్తున్నాడు. 14 ఏళ్ల ఆగ్రహబాటర్‌గా బెనొని విలోమోర్ పార్క్‌లో జరిగిన మూడో ODIలో వైభవ్ & ఆయన ఓపెనింగ్ భాగస్వామి ఆరన్ జార్జ్ పర్యాప్తి పెద్దగా 227 పరుగులని నిర్మించి, వైభవ్ 127 పరుగులు (63 బంతుల్లో సెంచరీతో) శతకం చేసి యువత వన్డేలలో యండర్-19 కెప్టెన్‌గా సెంచరీ చేసిన అత్యంక యువ ఆటగాడు అనే ఘనతను సాధించాడు. ఇందులో భారత్ ఇప్పటికే సిరీస్‌ను 2-0గా తీసుకుంది మరియు చివరి మ్యాచ్ కూడా గెలిస్తే బై-లాటరల్ ODI సిరీస్‌ను క్లిన్-స్వీప్ చేసిన అత్యక యువ కెప్టెన్గా రికార్డ్ నమోదు చేసుకోడానికి అతని దృష్టి నిలైంది. వైభవ్ గతంలో కూడా వేగంగా హాఫ్-సెంచరీస్, సెంచరీస్, శతకాలు నమోదు చేస్తూ వరుస ప్రదర్శనలు ఇచ్చాడు, దీనితో యువ క్రికెట్ ప్రపంచంలో అతని పేరు వెలుగులోకి వచ్చింది




# సంక్రాంతి సంచలనంగా! చిరంజీవి, ప్రభాస్ చిత్రాలు టికెట్ రేట్ల వివాదంతో హైకోర్టులో

సందేశం టైమ్స్ హైదరాబాద్: సంక్రాంతి 2026 సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి-అనిల్ రావిపూడి కాంబినేషన్లో రూపొందిన 'మన శంకరవరప్రసాద్ గారు' మరియు ప్రభాస్-మారుతి కాంబినేషన్లో వచ్చిన 'ది రాజాసాబ్' చిత్ర బృందాలు టికెట్ రేట్ల పెంపు, ప్రీమియర్ షోల అనుమతుల కోసం తెలంగాణ ప్రభుత్వానికి దరఖాస్తు చేశారు. అయితే, టికెట్ రేట్ల పెంపు విషయంలో స్పష్టత కోసం చిత్ర యూనిట్లు హైకోర్టును ఆశ్రయించి రెండు వేర్వేరు పిటిషన్లు సమర్పించగా, కొద్ది క్షణాల క్రితం విచారణ ప్రారంభమైంది. గతంలో 'అఖండ 2' చిత్రం సందర్భంలో కూడా ప్రభుత్వ నిర్ణయంపై వివాదం రాలేదని, సింగిల్ బెంచ్ ఎలాంటి పెంపు, బెనిఫిట్ షోల అనుమతించరాదు అని ఆదేశించగా, ఆ నిర్ణయాన్ని చిత్ర యూనిట్ డివిజన్ బెంచ్‌లో సవాల్ చేసి, స్టే పొందడం తెలిసిందే. ఈ క్రమంలో ఈ రెండు కొత్త చిత్రాల నిర్మాతలు కూడా హైకోర్టు ముందు తమ వాదనలను వినిపిస్తున్నారు. హైకోర్టు ఈసారి ఎలాంటి తీర్పు వెలువరిస్తుందనే టెన్షన్ ప్రస్తుతం సినీ ప్రపంచంలో నెలకొంది.




# ఏపీలో ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ ప్యానెల్ లభిస్తాయి: మంత్రి గొట్టిపాటి రవికుమార్

సందేశం టైమ్స్ అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సామాజిక న్యాయం దృష్ట్యా ఎస్సీ, ఎస్టీ సముదాయాలకు సోల్లార్ రూఫ్ టాప్ పథకం కింద ఉచితంగా సోలార్ ప్యానెల్స్ ఇవ్వనుంది అని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించారు. సాధారణ వర్గానికి ఈ పథకం ద్వారా రూ.78,000 వరకు సబ్సిడీ లభిస్తుందని, బీసీ సముదాయానికి అదనంగా రూ.20,000 అందుతుందని మంత్రి తెలిపారు. అలాగే, ప్రభుత్వం విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు కూటమి విధంగా వ్యతిరేకం అని కూడా స్పష్టం చేశారు. ఈ నిర్ణయం పునరుత్పత్తి మరియు పునరావృత ఇంధనానికి ప్రోత్సాహం కలిగిస్తూ, సామాజిక సమూహాల అభివృద్ధికి దోహదపడనుంది.



# ట్రంప్ మరోసారి నిప్పులు చెరిపి: వెనిజువెలా 'ట్రెన్ డీ అరాగువా' ముఠాను "జంతువులు"గా అభివర్ణన

సందేశం టైమ్స్ వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసలు, నేరాల నియంత్రణపై తీవ్ర విమర్శలు వెల్లడి, వెనిజువెలాకు చెందిన 'ట్రెన్ డీ అరాగువా' ముఠాను ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన గ్యాంగ్‌గా పేర్కొన్నారు. ఈ ముఠా సభ్యులను **"జంతువులు"**గా అభివర్ణిస్తూ, ఇప్పటికే పలువురిని బహిష్కరించి, మరికొందరిని జైలుకు పంపారని తెలిపారు. కొలరాడోలో జరిగిన భయంకర ఘటనను గుర్తుచేసి, గ్యాంగ్ సభ్యులు అపార్ట్‌మెంట్ భవనాలను ఆక్రమించి యజమాని వేళ్లను నరికివేశారని వివరించారు. స్థానిక గవర్నర్లు చర్యలపై నిష్ప్రభంగా ఉన్నందున, ఫెడరల్ ఏజెన్సీలు నేరగాళ్లను అదుపులోకి తెస్తున్నాయని, భద్రతా ఏర్పాట్ల కారణంగా నేరాలు తగ్గి వ్యాపారాలు, రెస్టారెంట్లు మళ్లీ కళకళలాడుతున్నాయని ట్రంప్ తెలిపారు. వాషింగ్టన్‌లో సైనికుల ఉనికిపై విమర్శలను ఎదుర్కొంటూ, భద్రతా దళాలున్నప్పుడే ప్రజలు సురక్షితంగా ఉంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.